పెద్ద కథ :

# ఎడారి పువ్వులు

"మధూ !"

కొండ ప్రక్క బండరాళ్ళ మధ్య సీత పిలుపు తెల్లటి దుప్పటి కప్పుకుని ఒంటరిగా కూర్చున్న మధు గుండెల్లో ప్రతిధ్వనించింది.

బరువైన నిట్టూర్పు వదిలాడు మధు బాబు

కొండంచు ప్రక్క పిచ్చి తీగెల మాటు నుంచి ఆవేదనను భరించలేక తిరిగి సీత పిలుపు !

మధు జ్ఞాపకాల్లో సీత పిలుపు చిరస్మరణీయం....

ఇన్నాళ్ల జీవించి సాధించిందేమిటో, యిప్పుడు జీవిస్తూ సాధిస్తున్నదేంటో అర్థం కాలేదతనికి-

ఆ చీకట్లో.... ఒంటరిగా....బండరాళ్ళ మధ్య.... ఎముకల్ని కొరికేస్తున్న చలిలో కూర్చున్నాడు. ఎప్పటిలాగే సీత వస్తుందని,

"మధూ !"

ఆ పిలుపు వింటుంటే చీకటి రేపుతున్న గాయాల్లోంచి రక్తం గజి బిజిగా కారినట్లయింది మధు బాబుకు.

రాను రాను పిలుపు దగ్గరౌతుంది.

"మధు !" అతనికి పదడుగుల దూరంలో ఏదో ఆకారం ఆగిపోయింది.

"సీత !"

ముందు అతనికేం కనిపించటంలేదు.

నిశ్శబ్దం....

మధు కదల్లేదు.

దూరంగా రావిచెట్టుమీద గుడ్లగూబ అరుపు-

"సీత !"

సమాధానం లేదు.

వెక్కి వెక్కి ఏడుస్తున్నట్లు శబ్దం....

మధుకు కూడా కన్నీళ్లు ఆగలేదు.

"నేనూ వస్తాను సీత !"

నిశ్శబ్దం....

"ఈ యెడారి జీవితం గడపటం నాకు చేతకాదు.... నువ్వు లేంది నే నెందుకు బ్రతకాలి.... ఎందుకు బ్రతకాలి ?"

"వా మధు !"

"నా మాట కాదు !"

"మధూ !" పిలుస్తూనే ఏడ్చింది...."

'మధు యింకేం మాట్లాడలేకపోయాడు'

రచన :

ఎం. ఏ. అజీజ్

సీత అలా ఏడుస్తూనే వుంది.

జాలి, ప్రేమ, నిర్లక్ష్యం. స్వార్థం, భక్తి- వీటన్నిటి ఆకారం మానవుడు.

మధు నిర్లక్ష్యం. సీత ప్రేమ. భక్తి, రాధ జాలి. శేషు స్వార్థం- యివన్నీ ఒకటి కాలేదు.... కావు !

మధు నిర్లక్ష్యం- "ఎడారి" అందులో సీత ప్రేమ. భక్తి- "ఎడారి పువ్వులు" ఎడారిలో అప్పుడప్పుడు పడే వర్షపు చినుకులు రాధ జాలి; పగలల్లా నిప్పులు రేగే ఎండ శేషు ! ఇవన్నీ ఒక్కటైతే ? కాలం ఆగిపోయేదేమోననిపిస్తుంది.

ఎవరూ ఎవర్ని ఉద్ధరించలేదు.... కొందరు కొందర్ని నాశనం చేశారు.... చివరికి వాళ్ళు నాశనమయ్యారు. మానవుడు యిలా ఎందు కౌతున్నాడు ? ఇదేనా సృష్టి రహస్యం ? నాగరికత ?? వాస్తవాల్ని సృష్టించలేని సృష్టికర్త గుండెలోంచి మానవుడు యివన్నీ దోచుకుని పుడుతున్నాడా?

* * *

అదో పల్లెటూరు-

అక్కడి జీవితపు తరహాలే వేరు.... పట్టణపు జీవితంకన్న వెయ్యి రెట్లు నయం అసహ్యం.... అందరూ కట్టుగా బ్రతుకుతారు.... ద్వేషాలుంటే కొట్టుకొని చస్తారు. ఒకరికోసం మరొకరు ప్రాణాలివ్వటానికి సిద్ధపడ్తారు.... !

అయినా మధుబాబు అక్కడ యిద్దరు విరోధుల్ని చూశాడు.... వారిద్దరిమధ్య వచ్చి గడ్డి వేసినా మండి బూడిద అవుతుంది.

వీళ్ళిద్దరికి అంత విరోధం ఎందుకొచ్చిందో ఆ ఊరి వాళ్ళకు కూడా తెలియదు. ఇలాంటి పరిస్థితుల్లో మధు బాబు ఆ ఊరికి టీచరుగా బదిలీ అయ్యాడు.

ఆ ఊళ్ళో అతనికి మొట్టమొదట పరిచయమైంది ధనవంతుడు. యిద్దరు విరోధుల్లో ఒకడు శేషయ్య-

"నీకేం కావలసినా నన్నడుగు- సిగ్గుపడకు ! మా యింట్లోనే నీకో గదిని ఖాళీ చేయిస్తాను.... అందులోనే వుండు ఎవరెన్ని చెప్పినా సరే వారి మాటలు వినకు. ఇక్కడ నాకో విరోధి వున్నాడు, వాడు నీకు ఎన్ని మాయ మాటలైనా చెప్పవచ్చు. కేవలం "ఊ.... కొట్టు.... వాడు రామనాథం !" గబ గబ చెప్పకోపోయాడు శేషయ్య మధు బాబు వీపు తట్టుతూ.

"అలాగే !"

"అలాగేనంటే కాదు ! నాకు ముందు మాటిచ్చి- తరువాత ఆ రామనాథం గాడితో చేయి కలిపిన వాళ్ళు ఆ రెండో రోజే యీ ఊరు విడిచిపోయారు. జాగ్రత్త !" అంటు చేతికర్రను ఊపుకుంటూ వెళ్ళిపోయాడు.

ఊళ్ళో అంత తొందరగా ఆపదా దొరుకుతుందనుకోలేదు- మధు.

చేతి గుడ్డతో చెమట తుడుచుకున్నాడు.

ఆ సాయంత్రం ఏమీ తోచక మధు అలా బయలుదేరాడు.

"ఏం బాబు! ఈ ఊరికి పంతులుగా వచ్చావా? బాగుంది జాగ్రత్తగా వుండు. ఆ శేషయ్యగారి యింట్లోనేనా బస? పాపం! నువ్వెంత అమాయకుడివోయ్.... అయినా ఫర్వాలేదు. నీ పంతులు పని నువ్వు చూసుకో. యితర విషయాల్లో జోక్యం కలుగజేసుకోక.... బాగుండదు బాధ పడ్తావు!"

మాటల్నిబట్టి అతను రామనాధం అనుకున్నాడు మధు.

వీపు తట్టి చిన్నగా నవ్వుకుంటూ వెళ్ళిపోయాడు రామనాదం.

ఊళ్ళో అడుగు పెట్టగానే అందరూ అతన్ని హెచ్చరిస్తూనే వున్నారు. ఎందుకో అతని కర్ధంకాలేదు.

బాగా వున్నవాళ్ళు- చదువుకున్న వాళ్ళు ఆ ఊళ్ళో ఆ రెండు కుటుంబాలే ఒకటి శేషయ్యది- రెండవది రామనాధం. రామనాధం మేడ కట్టిస్తే శేషయ్య రెండంతస్తుల మేడ కట్టించాడు.

అంతా వింతగా కనిపించింది మధుకు.

శేషయ్య కిర్రింది అంతస్తులో మధుకో గది నిచ్చాడు. అంత పెద్ద మేడలో అతనికి చెప్పుకోదగ్గ వాళ్ళెవరూ కనిపించలేదు.

శేషయ్య, ముగ్గురు నౌకర్లు, శేషయ్యగారి కూతురు రాధ-మధుతో కలిపి మొత్తం ఆరుగురు. అయినా ఆ యింట్లో ఎవరూ వున్నట్లే కనిపించరు.

మొదటిసారిగా మధు ఆ రోజు స్కూల్కెళ్ళాడు.

వాతావరణం అతనికి బాగా నచ్చింది. అతనితో కలిపి నలుగురు టీచర్లు- ఒక ఉపాధ్యాయుడు.... ఏడు వరకుంది. మొత్తం పిల్లలు నూటయాభై దాకా వున్నారు....

రోజులు మామూలుగానే గడచిపోతున్నాయి.

మధుబాబు ఆ ఊరువచ్చి అప్పుడే వారం రోజులకుపైగా అవుతుంది.

"మొగలాయి సామ్రాజ్య క్షీణతకు కారణాలు మీకేమైనా తెలుసా?" ఒకరోజు మధు క్లాసులో అడిగాను.

పిల్లలందరూ ఘొల్లుమని నవ్వారు.

చేతిగుడ్డతో నుదుటపట్టిన చెమటను తుడుచుకున్నాడు మధు.

"ఇంకా అపాఠం మొదలు కాలేదండి!" బుద్ధిమంతుడు ఒకడులేచి సమాధానమిచ్చాడు.

"దానికి నవ్వటం దేనికి?" కోపంగా అరిచాడు మధు.

పిల్లలెవరూ మాట్లాడలేదు. ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు.

ఇలాంటి సంఘటనలు చాలా జరిగాయి. కాని మధు చాలా తెలివిగా నిదానంగా పిల్లల్ని బుజ్జగించేవాడు.

ఆరోజు తొందరగానే యింటికి తిరిగొచ్చాడు మధు-తలనొప్పిగా వుండంవల్ల మంచంమీద పడుకుని కళ్ళుమూసుకున్నాడు.

అలా ఎంతసేపు పడుకున్నాడో తెలియదు. బైట ఎవరో నవ్వుతుంటే హఠాత్తుగా మెలకువ వచ్చింది.

సన్నటినవ్వు - మధురంగావుంది.

లేచి కూర్చున్నాడు.

దగ్గరకేసిన తలుపు సందుల్లోంచి బైటికి తొంగిచూశాడు.

రాధ తలంటి పోసుకున్నట్లుంది - వెంట్రుకలన్నీ గజిబిజిగా వున్నాయి. వెంకటగిరి చీరెమీద నీలిజాకెట్టు వేసుకొని చేతిలో ఆదేరంగు గాజులు-కళ్ళకు కాటుక- చామనఛాయ.........ఎంతో సుకుమారంగా వుంది.

మధు అలాగే కళ్ళప్పగించి చూస్తూ వుండిపోయాడు. అతనింతవరకు రాధను చూడలేదు - యిదే మొదటిసారి.

చిన్నగా తలుపులు తెరచి బైటికెళ్ళాడు.

రాధ అతనొచ్చింది గమనించలేదు.

అక్కడ తన వయస్సులోవున్న మరో యువకుడు-పాంటు, షర్టు తెల్లగావున్నాయి ఎర్రగా-చదువుకున్నవాడిలా కనిపించాడు.

రాధ అతనితో మాట్లాడుతు అప్పుడప్పుడు నవ్వుతోంది.

మధు తిన్నగా సన్నజాజి, గన్నేరు చెట్లుదాటి దొడ్లో బావిదగ్గరకెళ్ళి ముఖం చేతులు కడుక్కుని తిరిగి గదిలోకొచ్చాడు.

రాధ ఒంటరిగా నిలబడివుంది.

ఆమెతో మాట్లాడిన యువకుడులేడు. అతను వెళ్ళిపోయాడనుకున్నాడు మధు

ఈసారి రాధ మధును చూసింది

"మీరు....!" పలకరించింది.

"మధుబాబు అంటారు....యిక్కడ టీచర్గా పనిచేస్తున్నాను!"

రాధ మాట్లాడకుండా వెళ్ళిపోయింది.

అయిదు కావస్తుంది.

మధు బట్టలేసుకున్నాడు....

మంగమ్మ కాఫీ పట్టుకొచ్చింది....

"అయ్యగారున్నారా?"

"లేరండి.... పొలంవైపు వెళ్ళారు!"

మధు బయలుదేరాడు....

దార్లో రామనాధం కనిపించాడు.

"ఏమోయ్.... ఎలా వుంది వాతావరణం?"

"బాగానే వుందండి!"

"ఆఁ.... ఆఁ.... ఏమంటున్నాడు శేషయ్య?"

మధు నవ్వి ఊరుకున్నాడు....

"సరేగాని! నాకో పనిచేసి పెట్టాలి నువ్వు!"

మధు ఆశ్చర్యపోయాడు.

"పద యింటికి! చెప్తాను!" అంటూ భుజంమీద చేయివేసి తీసుకెళ్ళాడు.

"ఏం లేదోయ్! మా వాడికి చదువు

(తరువాయి 22 వ పేజీలో)

# ఎడారి పువ్వులు

(8 వ పేజీ తరువాయి)

చెప్పాలి!"

"ఎవరండి?"

"ఉన్నాడులే! వాడికి అన్నిట్లో సున్నాలే! అదీ చదువుతున్నాడు!" అంటూ చుట్ట వెలిగించాడు రామనాథం.

"అలాగేనండి!"

"రోజూ సాయంత్రం ఒక గంట చెప్పు జీతం గురించి ఆలోచించకు.... నీకు ఎంత యివ్వాలో నాకు తెలుసు!" అన్నాడు చిన్నగా నవ్వుతూ.

"అబ్బే! అదేం అక్కర్లేదండి!"

రామనాథం చుట్ట అవతల విసరేసి గట్టిగా నవ్వాడు.

"ఏమే సీత? మీ అయ్యకెట్లా వుంది? కొంచెమైనా తగ్గిందా?"

ఇంట్లోనుంచి వస్తున్న రాధ వయసులో వున్న సీత ఆగి మధు వైపు ఒక్కక్షణం చూసి- "కొంచెం నయంగా వుంది మావయ్యా!"

రాధ కన్నా కొంచెం లావు- తెల్లటి మామూలు చీరె, ఎర్రరంగు జాకెట్టు- మనిషికూడా ఎర్రగా వుంది.

రాధకు మించిన అందం సీతది....

"రేపు మా వాడు పట్నం పోతున్నాడు. మందులేమైనా అయిపోతే వాడితో చెప్పు- పట్టుకొస్తాడు!"

"అలాగే!"

సీత అక్కడ్నుంచి నడచి వెళ్ళిపోయింది....

"నాకు శెలవు యిప్పించండి!" మధు చేతులు జోడించాడు.

"అప్పుడే పోతానంటా వేంటోయ్! కొంచెం కాఫీ అన్నా తాగిపో- ఒరే! రంగయ్యా!" కేకేశాడు రామనాథం.

మధూ మాట్టాడకుండా కూర్చున్నాడు.

"శేషయ్య మంచివాడేనోయ్! అయినా నాకు వాడంటే పడదు.... నీ వయసులో మేం మంచి స్నేహితులం-" "అయ్యగారికి కాఫీ పట్టుకు రారా, అలా నిలబడ్డావేం" రంగయ్యను కసురుకున్నాడు మధ్యలో మాట లాపి.

మధు అతని వైపు వింతగా చూస్తూ కూర్చున్నాడు.

"అయితే ఒక చిన్న విషయంమీద యిద్దరికి యిలాంటి పరిస్థితి ఏర్పడింది. చూడు! వాడి అమ్మాయి రాధ అంటే మా పెద్దోడు శేషుకు పంచ ప్రాణాలు- ఏం చేయాలో అర్థంకావటం లేదు!" చుట్ట నోట్లో పెట్టుకొని వెలిగించుకున్నాడు. మధుకు చెమటలు పట్టాయి.

"మా వాడు బి. ఏ. రాధ మెట్రిక్! చూడు ఎంత మంచి జంటో! కాని అలా జరుగదు.... జరుగకూడదు.... జరుగనివ్వను. ఆ శేషయ్యగాడు నా కాళ్ళమీద పడ్డనాడు! ఆలోచిస్తాను!" పొగ వదులుతూ మీసం దువ్వుకున్నాడు.

రంగయ్య కాఫీ పట్టుకొచ్చాడు.

"అయినా పంతులు బాబు! సీత అంటే నాకు పంచప్రాణాలు. దాన్ని నా యింటి కోడల్ని చేసుకుంటే ఒక పేదవాడికి సహాయం చేసినట్లవుతుంది-!" అంటూ పక పక నవ్వి- "ఏంటో! నిన్ను చూస్తుంటే నన్ను నేను మరచి నీకన్ని విషయాలు చెప్పేస్తున్నాను. భలేవాడివోయ్! యింతవరకు ఎవరితో యీ విషయాలు చెప్పుకోలేదు నేను.... అంతవరకెందుకు- మొన్నటి దాకా వున్న యీ యింటి ఆడదానికికూడా చెప్పలేదు!"

మధుకు రామనాథం ప్రవర్తన వింతగా కనిపించింది.

మాటల్నిబట్టి అతనికి రాధ సీతలు యిద్దరూ యిష్టమే! కాని ఏది నిర్ణయించుకో లేకపోతున్నాడు.

"నేనిక వెళ్తానండి!" మధు లేచి నిల్చున్నాడు....

"ఆఁ.... మంచిది! రేపటినుంచి రావోయ్!" అంటూ చుట్ట అవతలకి పారేశాడు.

మధు బైట పడ్డాడు.

మనస్సంతా గందరగోళంగా వుంది.

దార్లో సీత కనిపించింది.

ఎవరితోనో మాట్లాడుతూ నవ్వుతోంది.

మధు సీతను పరీక్షగా చూశాడు.

సీత నవ్వులో- రాధ నవ్వులో ఏదో తేడా కనిపించిందతనికి- నిజంగా కూడా అంతే!

రాధ నవ్వితే విరజాజులు విచ్చుకున్నట్లుంటుంది.

సీత నవ్వితే మల్లెలు....

రాధ మంచు దెబ్బకు తట్టుకోలేక తలవంచే గులాబి కొమ్మలా వుంటుంది.

సీత చిరుగాలికి వొణికే లతలా వుంటుంది.

మధు ఆలోచించుకుంటూ గదికి చేరుకున్నాడు....

"ఏమోయ్ పంతులు! రామనాథం యింటి కెళ్ళావటగా! ఏమిటి విశేషాలు?" శేషయ్య ఎదురుపడి అడిగాడు.

మధుకు విసుగెత్తింది.

"ఏం లేదండి! వారబ్బాయికి చదువు చెప్పాలిట!" అని శేషయ్య ముఖంలోకి చూశాడు మధు.

"ఐతే మవ్వే మన్నావు?" ఆతృతగా అడిగాడతను.

మధు సందిగ్ధంలో పడ్డాడు.

"చెప్పనన్నానండి!"

"భేష్!" గట్టిగా నవ్వాడు శేషయ్య.

మధు గదిలోకెళ్ళిపోయాడు.

ఆ రాత్రి పడుకునే ముందు శేషయ్య మధు దగ్గరికొచ్చాడు.

"ఆఁ.... పంతులు! నీ ప్రవర్తన నాకేం నచ్చలేదు!" అన్నాడు....

(తరువాయి 25 వ పేజీలో)

## వారసత్వం

(16 వ పేజీ తరువాయి)

"అదేరా! నాకూ ఏమీ తోచడంలేదు. మీ వదినేమో" ఏమైనా సరే ఆయనకి చాకిరీ చెయ్యడం నా వల్లకాదు అంటోంది."

"అవునండీ! ఈ ముసలాడిక్కడే వుంటే ఏం?" పెద్దకోడలు ప్రశ్నించింది.

రామనాధ బాబుగారికి మతిపోయినట్లయింది. జాగ్రత్తగా వాళ్ళ మాటలు వినసాగాడు.

"తమ్ముడూ! ఇది విన్నావా? తన మూడో కొడుక్కికూడా చెలిగా౨ం ఇచ్చాడట! ఆ వెధవ రేపో, ఎల్లుండో వచ్చి, నాన్నదగ్గర బైఠాయించి, కల్లిబొల్లి కబుర్లాడి, ఆస్తంతా తన పేర రాయించుకొని "టింగు రంగా" అంటూ ఎగిరిపోతాడు. అప్పుడు నువ్వూ నేనూ ఏడుస్తూ కూచోవాలి!"

"అందుకు నన్నేం చెయ్యమంటావ్?" విసుగ్గా అడిగాడు.

"ఏమీలేదు! ఈ ముసలివాడెక్కువ రోజులు బ్రతకడు. ఉన్న నాలుగురోజులూ మన దగ్గరవుంచే, ఆస్తి మనచెయ్యి దాటిపోదు."

"ఎప్పుడో పోతాడని ఇప్పటినుంచే ఎవడు చాకిరీ చేస్తాడు? నా వల్లకాదు బాబూ" రెండో కోడలు.

'ఒరేయ్ అన్నాయ్! ఒక పని చేద్దామా'

"ఏమిటదీ?"

"ప్లీడరు ఇక్కడ వున్నాడుగా! తీసుకొచ్చి ఇప్పుడే ఆస్థి వీలునామా! వ్రాయించేస్తే!

"ఆల్ రైట్! నేను వెళ్ళి పిలుచుకొస్తా!" పెద్దకొడుకు గదిలోంచి బయటకి వెళ్ళడం కనిపించిందాయనకి. కోపంతో ఆయన మొఖం జేవురించింది. మనసంతా వికలమయిపోయింది. "కపట ప్రేమ! మర్మార్గులు. నా కొడుకులుకాదు వాళ్ళు! రాక్షసులు! వాళ్ళకొక్కవల్సింది నేనుకాదు. నా ఆస్తి!" ఆయనకి ఉద్రేకం వచ్చేసింది.

గుండెలు పిండేస్తున్నట్లు నొప్పి 'అబ్బా' గట్టిగా మూలిగారాయన, రెండో కొడుకూ, కోడలూ, పరుగెత్తుకొచ్చారు. తలాకిట్లోంచి ప్లీడరూ, పెద్ద కొడుకూ వచ్చి మంచం దగ్గర నిలబడ్డారు.

'మీరంతా కాసేపు బయట నుంచోండి' ప్లీడరు అన్నాడు. అందరూ బయటకు నడిచారు.

"విశ్వనాధంగారూ.... నా ఆస్థి అంతా లలితకి.... వెంకటాద్రిమయ్యకూతురు.... పేర....వ్రా....యండి! లలితే నా నిజమైన వారసురాలు! ఈ...." మాట్లాడలేక ఆగిపోయాడాయన. ప్లీడరు తొందరగా వ్రాసి కాయితం ఆయన కందించాడు. కాయితం తీసుకొని సంతృప్తిగా సంతకం పెట్టాడాయన.

### నీ బలమే నీ జాతి బలం

ఉధృతంగా విజృంభించింది నొప్పి బాధతో గట్టిగా అరచారాయన. ఆ తరువాత హాయిగా కళ్ళుమూసుకొన్నారాయన.

* * *

ఆ తరువాత తమ ఇద్దరి పేర వున్న ఆస్థి వీలునామాను అయిదు వేలు ప్లీడరుకిచ్చి తీసుకొని వెళ్ళిపోయారు ఇద్దరు కొడుకులూ, ఈసంగతి పరలోకంలోవున్న రామనాధ బాబుగారికేం తెలుస్తుంది గనుక?

## ఎడారి పువ్వులు

(22 వ పేజీ తరువాయి)

మధు ఆశ్చర్యపోయాడు.

"వాడు! రామనాధం విషయం నీకు తెలియదు.... నువ్వు రేపటి నుంచి వాళ్ళ బ్బాయికి చదువు చెప్పు!"

మధు అతనివైపు మౌనంగా చూస్తూ వుండి పోయాడు.

"ఏమిటోయ్ అలా చూస్తావు? వాడికే కాదు - యింకా ఎవరికైనా చెప్పు....డబ్బు నేనిస్తాలే .... ఆఁ .... నువ్వేం చదువుకున్నావు?"

"బి. ఏ. నండి!"

"అదేమిటోయ్! బి. ఏ. చదివి.... వంతులు పనికొచ్చావు? .... అయినా యిక్కడ నీకు హాయిగానే వుందిగా.... పడుకో!" అంటు వెళ్ళిపోయాడు.

మధుకు నవ్వాలో, ఏడ్వాలో అర్థం కాలేదు.

రామనాధాన్ని.... శేషయ్యను.... యిద్దర్నీ పోల్చి చూసుకున్నాడు. యిందులో ఎవరూ విరోధులు కారు.... యిద్దరు స్నేహితులే....! వారి మాటల పద్ధతి అతనికి నవ్వు తెప్పించింది....

అలా నవ్వుకుంటున్నప్పుడు అతనికి రాధ జ్ఞాపకానికొచ్చింది.... లేచి బైటికొచ్చాడు...

చిమ్మ చీకటి -

గన్నేరుచెట్టుదాకావచ్చి పైకి చూశాడు..

రాధ గదిలో దీపం వెలుగుతుంది.... దాని పలచటికాంతి కిటికీ ఊచల దాకా వచ్చి ఆగిపోయింది.

మధు తిరిగివచ్చి గదితలుపులు వేసుకున్నాడు.

— సశేషం

—::—

## భారత దేశంలో భూమ్యాధిపత్యం ఎవరిది?

(15వ పేజీ తరువాయి)

మరొక సమస్య ప్రారంభమయింది. భూస్వామికి, వ్యవసాయంచేసే వానికి గల సంబంధాలు అవాంఛనీయంగా తయారైనవి. దీనికే రాష్ట్ర ప్రభుత్వాలన్నీ కాలానుగుణ్యంగా పరిస్థితుల దృష్ట్యా సమగ్రమయిన కౌలుదారి చట్టాన్నిరూపొందించి రైతు స్థితిని మెరుగుపరిచాయి. ఏది యెట్లయినా భూమ్యాధిపత్యం ఎవరిదయినా ప్రస్తుత ఆత్యయిక పరిస్థితుల దృష్ట్యా రైతులు, భూస్వాములు అవసరమైతే తమకు సర్వాధిపత్యంగల భూములలోని పంటను దేశరక్షణ దృష్టితో ఉదారంగా ఇస్తారని ఆశిద్దాం.